# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

బుధవారం 10 నవంబర్ 2025

01


# తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ

**సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటం ఉద్యమంలో కీలక భూమిక పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరిచిన ఘనత కేవలం సోనియా గాంధీ కే దక్కుతుందని సోనియా గాంధీ తెలంగాణ ప్రదాత అని ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆధ్వర్యంలో సోని యా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చి హామీని నిలబెట్టుకున్న ఏకైక నాయకురాలని సోనియా గాంధీ అని అన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబానికి చెందినవారని, నిబద్ధత కలిగిన నాయకురాలని కొనియాడారు. దేశ ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని డా. మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిగా చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ ఉండేదే కాదని గత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న వ్యాఖ్యలను గుర్తు చేశారు. తెలంగాణను దేశంలో అగ్రస్థానానికి తీసుకెళ్లడంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ద్వారా విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. 10 ఏండ్లు పాలించిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిందని విమర్శించారు. అప్పుల ఊబిలో కూరుకు పోయిన రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు. ప్రస్తుతం నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీ భారం పడుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని చెప్పారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదేనని , కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారని తెలిపారు. మరో 20 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి దిశగా ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. పేదలకు ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి, వారి కుటుంబ సభ్యులు ఇతర నాయకులు ఫామ్ హౌజులు, బంగ్లాల నిర్మాణాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ధర్మపురి మండలాధ్యక్షుడు సంగనభట్ల దినేష్ తో పాటు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న శ్రీజ్యోతి బీమ్ భరత్**



**చేవెళ్ల డిసెంబర్ 9 (నినాదం):** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏఐసీసీ కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేకులు కట్‌చేసి, కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్య దినం, రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ జన్మ దినం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

**కాంగ్రెస్ సర్కార్ సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుంది**

**గత బిఆర్ఎస్ సర్కార్ సర్పంచులను మోసం చేసింది**

**గ్రామాల్లో సుడా చైర్మన్ సుడిగాలి పర్యటన**



**కరీంనగర్, డిసెంబర్ 9(నినాదం) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని 10 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. గత బిఆరెస్ సర్కార్ సర్పంచులను అవమానించిందని, నిధులు ఇవ్వకుండా విధులు నిర్వర్తించకుండా మోసం చేసిందని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుందని, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సుడా తరపున గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.. బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను నమ్మొద్దని, రెండేళ్ల ప్రజాపాలన చూసి కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు నిలబడాలని ఆయన కోరారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# దొనూర్ సర్పంచ్ ఏకగ్రీవం

**గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలి**

**మంత్రి అడ్లూరి ఆదేశం**



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 9 ( నినాదం) :** దొనూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా దాసరి పురుషోత్తం ఏకగ్రీవం అయ్యారు . ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థి పురుషోత్తం మర్యాద పూర్వకంగా రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పురుషోత్తంను మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం , తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం పేద ప్రజలకు చేరేలా నిరంతరం కృషి చేయాలని సూచించారు. గ్రామానికి చెందిన మరొకరు సైతం నామినేషన్ దాఖలు చేయగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా యువత స్థాని నాయకులు ముందుకు సాగిన నేపథ్యంలో నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో దాసరి పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధే లక్ష్యంగా గ్రామ పరిశుభ్రత, రహదారులు, తాగునీటి సదుపాయాలు తదితర ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే బాధ్యత గా ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు గ్రామ ప్రజలు, పెద్దలు, కార్యకర్తలు ఈ ఏకగ్రీవ విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహులు ఏకగ్రీవం అయ్యేవిధంగా ముఖ్య భూమిక పోషించారు. గ్రామ ప్రజల సంపూర? మద్దతుతో పురుషోత్తం సర్పంచ్‌గా ఎంపిక కావడం వలన గ్రామ అభివృద్ధికి మంచి సూచికగా నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామ యువత కూడా ఈ ఎన్నికలలో చురుకుగా పాల్గొని ఐక్యతను చాటిచెప్పేదిశగా అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. థోటా రమేష్, మాజీ ఉప సర్పంచ్ కల్యాడపు శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యం బంగారం, పొదేటి ఉపేందర్, పొదేటి తిరుపతి, ఆట అశోక్, శనిగరపు సుదాకర్, గొట్టం ప్రణయ్, కండ్లే రవి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొండాపూర్ సర్పంచ్‌గా తాటిపర్తి రాజవ్వ ఏకగ్రీవం



**వెల్గటూర్,డిసెంబర్9(నినాదం) :** ఉమ్మడి వెల్గటూర్ మండలంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి.ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం రోజున ఉపసంహరణలకు చివరి రోజు కావడంతో పలు చోట్ల అభ్యర్థులు వారి నామినేషన్ లను ఉపసంహరించుకున్నారు. ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులుగా ముగ్గురు బరిలో ఉండగా.. ఇద్దరు అభ్యర్థులు వారి నామినేషన్ లు ఉప సంహరించు కోవడంతో సర్పంచ్ గా తాటిపర్తి రాజవ్వ తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి మండలంలోనే ఏకగ్రీవ సర్పంచ్ గా తాటి పర్తి రాజవ్వ తిరుపతి చరిత్ర సృష్టించారు.ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పర్తి శైలేందర్ రెడ్డి మాతృమూర్తి అయిన తాటి పర్తి రాజవ్వ సర్పంచ్ గా ఏకగ్రీవం కావడంలో శైలేందర్ రెడ్డి విశేష కృషి చేశారు.కొండాపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని రాజవ్వ ఏకగ్రీవంతో మరోమారు రుజువైంది.

# అజ్మీరా బాలినే అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్ మోహినుద్దీన్**





**కొత్తగూడెం, డిసెంబర్9(నినాదం) :** చుంచుపల్లి మండల పరిధిలోని వెంకటేశ్వర కాలనీ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అజ్మీరా బాలేని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గౌస్ మోహినుద్దీన్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వెంకటేశ్వర కాలనీలో డోర్ టు డోర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. అజ్మీరా బాలి ఎన్నికల గుర్తు ఉంగరం పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు..**

తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జెబీ శౌరి, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ అల్లాడి నరసింహారావు, జిల్లా నాయకులు జెవిఎస్ చౌదరి, మాజీ కౌన్సిలర్లు తంగేళ్ల లక్ష్మణ్, మోరే రమేష్, మైనారిటీ టౌన్ సెక్రటరీ ఎండి దావూద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గద్దం రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరు రామదాస్, కాంగ్రెస్ నాయకులు నరసింహారావు, గాండ్ల సురేష్, ఏ ఎస్ జె అధ్యక్షులు షేక్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మూడు విడతల ఎన్నికలకు జిల్లా పోలీసులు శాఖ సర్వం సిద్ధం**

**శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 9.(నినాదం):** జిల్లాలో మూడు విడతలుగా జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తయ్యా యని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ముందస్తు చర్యల భాగంగా రౌడీ షీటర్లు, అపరాధ ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ఇప్పటికే లిబైండోవర్ చర్యలులి చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో లిఫ్లాగ్ మార్చ్‌లి నిర్వహించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే కాకుండా పోలీసు హాజరు, లికట్టుదిట్టమైన భద్రతాలి చర్యలను ప్రజలకు స్పష్టంగా చాటిచెప్పామని తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద లిప్రత్యేక పహారా,లి క్రమశిక్షణ చర్యలు అమలు చేయబడతాయి. నిఘా బృందాలు, లిస్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ టీమ్‌లులి పరస్పర సమన్వయంతో పనిచేసేలా పక్కా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అభ్యర్థులు, కార్యకర్తలు మరియు ఓటర్లు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ మా ప్రధాన ధ్యేయం. ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి." అని తెలిపారు.

18

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**చెన్నూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**



**చెన్నూర్ డిసెంబర్ 9(నినాదం) :** చెన్నూరు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ%ూ% ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ చేసిన కృషి మరువలేనిదన్నారు ఈరోజు మనకు తెలంగాణ రాష్ట్రం ఉన్నది అంటే ఆరోజు అమ్మ సోనియా గాంధీ ఇవ్వడం వలనే అని అన్నారు ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ సీనియర్ నాయకులు వొద్నాల శ్రీనివాస్, చెన్న సూర్యనారాయణ, ఖలీల్, ఈర్ల నారాయణ, చెన్నూరి శ్రీధర్, పాతర్ల నాగరాజు, మహేష్, అన్వర్, జావిద్ సాహిర్ కమలాకర్, చింతల శ్రీనివాస్, సలీం, అబ్రార్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యలపై స్పందించండి

**రోడ్లపై కుక్కలు కోతులు , ఆవులతో ప్రజల ఇక్కట్లు**

**చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్**



**ధర్మపురి ప్రతినిధి. డిసెంబర్ 9 ( నినాదం) :** ధర్మపురి పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారుల వెంట , పలు కూడళ్లలో వీధి కుక్కలు కోతులు ఆవుల వలన పట్టణ ప్రజలతో పాటు భక్తులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సమస్య పరిష్కారానికి వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ కోరారు. ఈ మేరకు మంగళవారం బీజేపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమీషనర్ కు వినతిపత్రం సమర్పించారు. బీజేపి పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ మాట్లాడుతూ దక్షిణ కాశిగా ప్రసిద్ధి గాంచిన ధర్మపురి పుణ్యక్షేత్రంలో వీధి కుక్కలు, కోతులతో పట్టణ ప్రజలతో పాటు దేవాలయానికి వచ్చే భక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు . చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు బయటకు రావాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో కూడా ఈ కుక్కల కోతుల దాడుల వల్ల కొందరు చనిపోయారని అయినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. సుప్రీంకోర్టు వీధి కుక్కలకు ఇంజక్షన్లు వెయ్యమని ఆదేశాలు జారీ చేసినా కూడా సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించక పోవడం చాలా విచారకరం అని అన్నారు. ఈ వీధి కుక్కల దాడులతో రేబిస్ వ్యాధి సోకి ప్రజలు మరణించే ప్రమాదం ఉందని అన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా వీధి కుక్కలు గుంపులు గుంపులు గా ఉన్నాయని ఆసుపత్రులు పాఠశాలలు , బస్టాండ్ వద్ద ప్రజలు ఎక్కువ రద్ధి ఉన్నచోట తిరుగుతూ ఏ క్షణాన ఎవరిపై దాడి చేస్తాయెరీ తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పట్టణంలోని వీధి కుక్కలని వెంటనే డాగ్ స్టోర్ ఫామ్స్ కు తరలించాలన్నారు. అలాగే కోతుల విషయంలో కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుక్కల కోతుల వలన దాడికి గురైన బాధితులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే ఆసుపత్రిలో సరియైన సదుపాయాలు సరైన వ్యాక్సిన్ లేక పెద్ద ఆస్పత్రులకు, ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని దానిని కూడా దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఆసుపత్రిలో సరైన సదుపాయాలు , వ్యాక్సిన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ధర్మపురి పట్టణంలో ఒక గోశాల ఏర్పాటు చేసి ఆవుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో,జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు దోనకొండ నరేష్,సీనియర్ నాయకులు పల్లెర్ల సురేందర్, పట్టణ ఉపాధ్యక్షులు అప్పం మల్లేష్, సుంకు మధుసూదన్, కార్యదర్శి కలకోట రాజు, యువ మోర్చా నాయకులు మండలోజి సూరజ్ , సోషల్ మీడియా ఇన్చార్జ్ కాశెట్టి హరీష్, ఆనందాస్ నవీన్, సోమిశెట్టి శివ సాయి , ఆసం సురేష్, దుర్గం సుధాకర్, పాత నాగరాజు శర్మ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విజయ్ దివస్



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 9 ( నినాదం) :** ధర్మపురి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం"విజయ్ దివాస్" ను ఘనంగా నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు ధర్మపురి పట్టణంలోని తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విజయ్ దివస్ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింతలకు,రోగులకు పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డిసీఎంఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ , మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య , సీనియర్ నాయకులు ఒడ్నాల మల్లేశం , సంగి శేఖర్ మాజీ కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ




**రాజేంద్రనగర్ డిసెంబర్ 9 (నినాదం) :** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ (కలెక్టరేట్) ఆవరణలో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కలెక్టర్ అన్నారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో వివిధ వర్గాల ప్రజల తో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా మమేకమయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ అధికారులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఫలాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కూడా అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి లోబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అమరవీరుల కుటుంబాలు నీల దినేష్ చంద్ర, %ూ/శీ% నీల రమేశ్, ఏన్నెల్ల శేఖర్ రెడ్డి, కాకి కుమార్ నరసింహ మరియు సాంస్కృతి కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత జడ్పీ సీఈఓ కృషా?రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందరావు, డిపిఓ సురేష్ మోహన్, కలెక్టరేట్ రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం, తెలంగాణ
10 డిసెంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## తెలంగాణ అస్తిత్వం ఆత్మగౌరవానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీక

**జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం):** తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఐడిఓసి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా అటవీశాఖ అధికారి అరవింద్ ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడిఓసి లో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం జిల్లా ప్రజలకు స్పూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, విలువలను చేరవేయడానికి ఈ విగ్రహం ఉపయోగపడుతుందని తెలిపారు. ఐడిఓసి ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం ఎత్తు 12 అడుగులు ఉండగా, దిమ్మె ఎత్తు ఆరు అడుగులు, మొత్తంగా 18 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## సాఫ్ట్వేర్ ఉద్యోగి సతీమణి సర్పంచి బరిలో

**గ్రామ అభివృద్ధి కోసమే పోటీలో**

**బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాదాసు జ్యోతి**



**కోదాడ /నినాదం:** సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ మంచి స్థానంలో ఉన్నప్పటికీ తన గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన మాదాసు కృష్ణ తన సతీమణి మాదాసు జ్యోతిని సర్పంచి పోటీలో నిలిపారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కత్తెర గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు... ఈ సందర్భంగా ఇరువురు దంపతులు మాట్లాడుతూ.... గ్రామానికి సేవ చేయాలని లక్ష్యంతో హైదరాబాదులో ఉద్యోగం కాదని వచ్చామని తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామంలో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యావంతుడుగా చదువుకున్న వారుగా గ్రామాన్ని అభివృద్ధిలో ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నామని గెలిచిన వెంటనే ఆ ప్రణాళికను అమలు చేస్తామన్నారు... గ్రామ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు... అనంతరం వారు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించి కత్తెర గుర్తులు చూయిస్తూ ఓటు వేయాలని కోరారు.

## విజయ్ దివస్ (డిసెంబర్'9) సందర్బంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**



**మిర్యాలగూడ డిసెంబర్ 9 (నినాదం):** ముఖ్యమంత్రి KCR దీక్షానుసారం అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తునట్లు పార్లమెంట్ లో ప్రకటించిన రోజును నేటి "విజయ్ దివస్" నియోజకవర్గ కేంద్రం బా.రా.స పార్టీ కార్యాలయం నందు తెలంగాణ తల్లి చిత్రపటానికి పట్టణ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ '29 న దీక్షా దివస్ కార్యక్రమం ఎలాగైతే విజయవంతం చేసారో అలాగే ఈ రోజు విజయ్ దివస్ కార్యక్రమాన్ని కూడా దిగ్విజయం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు. బారాస కార్యాలయం నుంచి డాక్టర్.బిఆర్ .అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేస్తి నివాళు లు అర్పించారు. కార్యక్రమములో సీనియర్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పి కొ-ఆప్షన్ మెంబర్ ఎండి.మోశిన్ అలీ, అన్నబీమోజు నాగార్జున చారి, బారాస రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్ధ, ఎండి.మగ్దుం పాషా, ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మాజీద్, BRS సీనియర్ మహిళా నాయకురాలు ఎండి.షెహనాజ్ బేగం, పెద్ది శ్రీనివాస గౌడ్, ఎండి.షోయబ్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, GDR జాని, పాలుట్ల బాబయ్య, సాదినేని శ్రీనివాస రావు, గౌడ్, మరియు మహిళలు, నాయకులు, కార్యకర్తలులి తదితరులు పాల్గొన్నారు.

## 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**మిర్యాలగూడ డిసెంబర్ 9(నినాదం):** 102 సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా 108,102 క్లస్టర్ మేనేజర్ సలీం , జిల్లా మేనేజర్లు మధు, ఇమామ్ పాషా కోరారు. మంగళవారం మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలను ఎక్స్ రే పరీక్షలు , టీబీ స్క్రీనింగ్, రక్తపోటు (బీపీ), షుగర్ (డయాబెటిస్)తో పాటు ఇతర అవసరమైన వైద్య పరీక్షలను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం 102 సిబ్బంది కెప్టెన్ నాగరాజు గ్రామ ప్రజలను 102 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం గ్రామ ప్రజలను గ్రామములో వదిలి పెట్టడం జరిగింది. ఇలాంటి అద్భుతమైన102 సేవలను అవసరమున్న మిగతా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మనిగిళ్ళ సర్పంచ్‌గా శివ యాదవ్‌ను గెలిపించండి

**బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం):** మనిగిళ్ళ గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శివ యాదవ్ కత్తెర గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పెద్దమందడి మండలం మనిగిళ్ల గ్రామంలో శివకు మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో మనిగిళ్ళ గ్రామంలో జరిగిన అక్రమాలను, మాజీ మంత్రి కబ్జాల మీద ప్రశ్నించిన శివ యాదవ్ ను అక్రమంగా అరెస్టు చేయించి పోలీసులచే లాఠీ దెబ్బలు కొట్టించి నాటి పాలకులు పైశాచిక ఆనందం పొందారన్నారు. లాఠీ దెబ్బలు తిని కేసులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన శివ యాదవ్ కు ఎమ్మెల్యే మేఘారెడ్డి మనిగిళ్ల సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉన్న శివ యాదవ్ ద్వారానే మనిగిళ్ళ గ్రామ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో శివ యాదవ్ మీద అక్రమ కేసులు పెట్టించడమే గాక, నేడు శివ యాదవ్ పై పోటికి కూడా అతడినే అభ్యర్థిగా నిలపడం మాజీమంత్రి అహంకారానికి పరాకాష్ట అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలను ఎదుర్కోవడానికి ఉన్నత చదువు అక్కర్లేదని, చదువుకున్న అహంకారంతో ప్రజలను వేధించే వ్యక్తి కన్నా... సంస్కారంతో ఊరికి మేలు చేయాలనే తపన ఉన్న శివ యాదవ్ ను ఎన్నుకోవడం మేలని అభిప్రాయపడ్డారు.

గత ప్రభుత్వంలో శివ యాదవ్ పై అక్రమ కేసులు పెట్టించిన నియంతపై అతనికి సహకరించిన అధికారులపై బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేసి, అణచివేతకు గురైన శివ యాదవ్ కు అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజా సమస్యలపై అవగాహన కలిగి, వాటి పరిష్కారానికి కృషిచేయడంతో పాటు అధిక నిధులు తెచ్చి గ్రామాభివృద్ధి చేయగలిగే శివ యాదవ్ కత్తెర గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్, అంజన్న యాదవ్, దేవర శివ, రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అంబటి రమేష్, మద్దిలేటి, వెంకటన్న, హరిజన్ రత్నయ్య, మహేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బోడి కృష్ణ, భూపని మన్యం, కొండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్షా వల్లే తెలంగాణ రాష్ట్రం

- తెలంగాణ రాష్ట్రాన్ని దిక్సూచిగా మార్చింది కేసిఆరే
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం):** కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. విజయ దివాస్ డిసెంబర్ 9 సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ సచ్చేడో తెలంగాణ వచ్చాడో అంటూ నవంబర్ 29 నుండి డిసెంబర్ 9 వరకు చేసిన ఆమరణ దీక్షతో కేంద్రం తెలంగాణ ప్రకటన చేసిందని, కెసిఆర్ రణబేరీ,ఆత్మార్పణకు సంకల్పించిన రోజు కాబట్టి డిసెంబర్ 9 విజయ దివాస్ గా జరుపుకుంటున్నామని అన్నారు. డిసెంబర్ 9 తర్వాత ఎన్నో ఒడిదొడుకులు, నిర్బంధాలు ఎదుర్కొని కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. దేశ చిత్రపటంలో మాయమైన తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా మార్చిన ఘనత కెసిఆర్ దని అన్నారు. ఆంధ్ర నాయకుల చెప్పు చేతుల్లో తెలంగాణ కాంగ్రెస్ ఉందని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టేవిధంగా రేవంత్ రెడ్డి పాలన ఉన్నదని విమర్శించారు. కెసిఆర్ ఆమరణ దీక్ష, అమరవీరుల త్యాగాల వల్ల వచ్చిన రాష్ట్రం నేడు తిరోగమన దశలో ఉందని, ఇది భావితరాలకు ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సుపరిపాలన కావాలంటే మళ్ళీ కెసిఆర్ సర్కార్ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికై పాటుపడే వ్యక్తి ఎండి ఆయుబ్ పాషా

- ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఉగ్గంపల్లి బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 09(నినాదం):** మహబూబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికై ముందుకు అడుగులు వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆయుబ్ పాషా ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులందరి ఏకమై సర్పంచ్ అభ్యర్థి పక్షాన ఊరూరా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి రెడ్యానాయక్ వ్యక్తిగత సహాయకుడు ఎండి ఆయుబ్ పాషా ఉగ్గంపల్లి గ్రామానికి జరగవలసిన అభివృద్ధి తెలిసిన వ్యక్తి కావున గ్రామస్తులందరూ ఏకమై గెలిపించుకుంటామని స్వేచ్ఛగా సర్పంచ్ అభ్యర్థి వెంట తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం,తండా తండనా రోడ్లను వేసి డోర్నకల్ నియోజకవర్గనే రోడ్ల మాయంగా మార్చిన ఘనత కూడా మాజీ మంత్రి రెడ్యానాయక్ కు దక్కుతుందన్నారు. ఉగ్గంపల్లి లో ప్రతి ఇంటికి తిరుగుతూ ఓట్లను అభ్యసిస్తూ,అభివృద్ధికై పాటుపడే వ్యక్తిని కావున ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్ మహాశయులకు అభ్యర్థించారు. అబద్దాల హామీతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఓట్లేసి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉగ్గంపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం గ్రామ అభివృద్ధే తమ ఏకైక లక్ష్యం

- సర్పంచ్ అభ్యర్థి పలుస శేఖర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9(నినాదం) :** బుద్ధారం గ్రామ అభివృద్దే తమ ఏకైక లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధిలో ప్రజలందరం భాగస్వాములం అవుదామని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పలుస శేఖర్ గౌడ్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు. మంగళ వారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఒక విద్యావంతుడిగా ప్రజలకు సేవ చేయాలని తపనతోనే సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో గ్రామంలోని జాగిర్దర్ కాలువ ద్వారా బుద్ధారం ప్రజలకు వ్యవసాయానికి సరిపడా నీరును అందించిన ఘనత బిఆర్ఎస్ దని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారాలు అందించాలని కోరారు. గతంలో సర్పంచులుగా పని చేసిన వ్యక్తులు గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని,దీంతో గ్రామంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, మంచినీరు, తదితర సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ప్రజలకు వివరించారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచేందుకు తాను భారాస పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్నానని చెప్పారు. ప్రజలందరూ తనను ఆదరించి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే నిరంతరం ప్రజల కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రాజకీయాలు చేయడం కాదని, విద్య, వైద్యం, అభివృద్ధి చేసి చూపించాలని అప్పుడే ప్రజలు ఆదరిస్తారన్నారు. గ్రామంలో చేసే అభివృద్ధిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని, గెలిచిన వెంటనే ఒక్కొక్కటిగా పనులు పూర్తి చేసి ప్రజల ఆధారాభిమానాలు చూరగొంటానని చెప్పారు. ప్రజలు అందరూ తనను ఆదరించి ఓటు వేయాలని కోరారు. గ్రామంలోని ఏ వార్డుకి వెళ్లిన ప్రజలు తనను ఆదరిస్తున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఏదుల సర్పంచిగా కాటమోని పరుశురాం యాదవ్‌ను గెలిపించండి





- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం):** ఏదుల గ్రామ సర్పంచిగా కాటమోని పరుశురాం యాదవ్ ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రంలో పరుశురాం యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజా సమస్యలపై అవగాహన కలిగి వాటి పరిష్కారానికి కృషిచేయడంతో పాటు అధిక నిధులు తెచ్చి గ్రామాభివృద్ధి చేయగలిగే పరుశురాం యాదవ్ యాదవ్ ఉంగరం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మశన్న, సుఖేందర్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షుడు హనుమంతు, ప్రధాన కార్యదర్శి జానకిరామ్ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శాంతినగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వాడ కొప్పుల ఉమా

**సిపిఐ ఆధ్వర్యంలో ఊపందుకున్న ప్రచారం**



**కోదాడ/అనంతగిరి( నినాదం):** శాంతినగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా వాడ కొప్పుల ఉమా పోటీ చేస్తున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి నాయకత్వంలో గ్రామంలో ప్రచారం చురుగ్గా కొనసాగుతోంది. గ్రామస్తులతో ముచ్చటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది... ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని త్రాగునీరు రహదారులు, మౌలిక వసతులు, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కలిసి వారి అవసరాలు తెలుసుకోవడం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీని ముందుకు తీసుకెళ్లడం తమ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు... అనంతరం బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, శాంతినగర్ పంచాయతీకి శ్రమించే, సేవాభావం కలిగిన నాయకురాలు అవసరం ఉందని, వాడకొప్పుల ఉమా అదే నిబద్ధతతో పనిచేయగలరని నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న ప్రచార సమావేశాలు, ఇంటింటి పర్యటనలకు ప్రజలు ఉత్సాహంగా స్పందిస్తున్నారని తెలిపారు. శాంతినగర్ గ్రామంలో సిపిఐ పార్టీ విజయం ఖాయమని చెప్పారు.

## అధికారులు పూర్తి అవగాహనతో పని చేయాలి



**మిర్యాలగూడ డిసెంబర్ 9 (నినాదం) :** ఎన్నికల అధికారులు పూర్తి అవగాహనతో గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎన్నికల సహాయ అధికారి ఎం.శేషగిరిశర్మ కోరారు. మిర్యాలగూడ మండలం గ్రామపంచాయతీలకు డిసెంబర్ 14న నిర్వహించనున్న ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపులోని కళాభారతి మినీ రవీంద్రభారతి మినీ ఆడిటోరియంలో నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండి ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులతో నిర్వహించామని దీనిని అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన చేసుకోవాలని, బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన ఫారం-25 (బ్యాలెట్ పేపర్) పిఓ డెయిరీ, పిఓ డిక్లరేషన్లను పూరించడం, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేటట్లు చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ మాతంగి రమేశ్, ఎంఇఓ ఎల్.బాలునాయాక్, మండల పరిషత్ సూపరింటీండెంట్ పి.కరుణాకర్, మాస్టర్ ట్రైనర్స్ సైదిరెడ్డి, గడపాటీ కోటయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగంపై అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు - ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం గణపురం మండలం, చెల్పూర్ లో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై టి.ఎస్.ఎస్. కళాకారులు కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. కళాజాతల ద్వారా ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించు కోవాలని సందేశాన్ని అందించారు. ప్రతి అర్హత ఉన్న పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చాలని, ఎన్నికలను నిర్దిష్ట నియమావళి ప్రకారం శాంతియుతంగా, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎస్ కళాకారులు మైసా ఎర్రన్న, దుప్పటి రవి, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, గడ్డం రజిత తదితరులు పాల్గొన్నారు.

బుధవారం, తెలంగాణ
10 డిసెంబర్ 2025

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి

### ఎమ్మెల్యే రామచంద్రునాయక్



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 09(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సోమ్లా తండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా బదిలీ బిచ్య నాయక్ ను డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ బలపరిచారు.మంగళవారం సోమ్లా తండా గ్రామ పంచాయతీ లో పర్యటించిన ఎమ్మెల్యే ను మాజీ సర్పంచ్ భూక్యా కృష్ణ నాయక్ ఘనంగా స్వాగతం పలికారు.సోమ్లా తండా అభిరుద్ది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు..ఈ కార్యక్రమం లో తండా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అందరూ ఆదరించండి అభివృద్ధి చేస్తా..

### సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం):** అందరూ ఆదరించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థి నక్క బంగారయ్య అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి తమ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గెలిచిన వెంటనే ఒక్కొక్కటి పరిష్కరిస్తానని, ఎన్నో సమస్యలు గ్రామంలో ఉన్నాయన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, కావలసిన పనులను గుర్తించామని, గెలిచిన అనంతరం పనులు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఏ వార్డు కెళ్ళిన ప్రజలు తమకు ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని చెప్పారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, ప్రజల ఆశలను ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన సతీమణి జయలక్ష్మి ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఓటు అడుగుతున్నారు. ఒకసారి మాకు అవకాశం ఇవ్వాలని, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని చెప్పారు. వారి వెంట గ్రామస్తులు, అనుచరులు పాల్గొన్నారు.

## చివరి రోజు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం





**మహబూబాబాద్, డిసెంబర్ 9 (నినాదం):** మహబూబాబాద్ నియోజక వర్గ వ్యాప్తంగా చివరి రోజు ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. నియోజక వర్గంలోనీ కొన్ని గ్రామాలలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు డిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం లో ఎంతో మంది పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత మన ప్రజా ప్రభుత్వానిదే కానీ గత 10 ఏళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని కనీసం ఒక్క కుటుంబానికైన రేషన్ కార్డ్ ఇచ్చిందా, సంక్షేమ పథకాల పేరిట పేదలను మోసం చేసి కేవలం గత ప్రభుత్వ నాయకులు మాత్రమే జేబులు నింపుకున్నారు..కానీ పేదలకు ఇవ్వలేదు అని ఈ సందర్భంగా తెలియజేశారు.మన ప్రజా ప్రభుత్వం లో ఎంతో మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ,ఉచిత విద్యుత్,మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు,పేదలకు ముడుపుటల కడుపు నిండా తినడానికి సన్నబియం అంతేకాకుండా అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించిన మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి ప్రజలు పట్టం కట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించి గ్రామాల అభివృద్ధికి పట్టం కట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### ఎస్పీ శబరీష్

**మహబూబాబాద్, డిసెంబర్ 09(నినాదం):** జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. జిల్లా పరిధి పోలీస్ అధికారులు, సిబ్బంది తొ జిల్లా ఎస్పీ శబరీష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేసారు. పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతిభద్రతలు దృఢంగా ఉండేలా సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఉదయం నుంచే పోలీసులు తమ స్థానాల్లో చేరి, ఓటర్లు ప్రశాంతంగా ఓటు వేయడానికి అన్ని రకాల సౌకర్యాలు మరియు భద్రతా చర్యలను ఎంచుకుంటారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం అన్నారు. అవసరం లేకుండా తిరిగే వ్యక్తులను పర్యవేక్షిస్తూ, అనుమానాస్పద చర్యలు కనబడితే వెంటనే స్పందించాలని అన్నారు. సెన్సిటివ్ మరియు హై సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లలో అదనపు పికెటింగ్, వీడియో రికార్డింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు ఏర్పాటు చేయబడ్డాయి. పోలింగ్ స్టేషన్‌లో ప్రచార సామగ్రి, మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు తీసుకురావడం అనుమతించబడదని తెలిపారు. మహిళలు, వృద్ధులు,



దివ్యాంగులకోసం ప్రత్యేక క్యూలైన్లు అమల్లో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను

కఠిన భద్రతా చర్యల మధ్య రిసీవింగ్ సెంటర్లకు తరలిస్తారు. రూట్ మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉండి, ఎటువంటి అప్రతీక్షిత ఘటనలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు బ్యాలెట్ బాక్స్ రవాణాలో ఉండే ఏ టీమ్‌కైనా తమ స్థానాన్ని విడిచి వెళ్లే అవకాశం లేదన్నారు.పోలీస్ కమ్యూనికేషన్ సిస్టమ్స్, వైర్‌లెస్, VHF సెట్లు పూర్తిగా పని చేయాలి. మొబైల్ పార్టీలు, పికెట్స్, చెక్ పోస్టులు, బాండోబస్తు టీమ్స్ అన్ని సమయాల్లో అలర్ట్‌లో ఉండాలని పేర్కొన్నారు. ఓటర్ల రాకపోకలు, రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ కంట్రోల్ అన్నీ సక్రమంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఉద్రిక్తత, గుంపుల గుమికూడింపు, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి వంటి పరిస్థితులు ఏర్పడితే వెంటనే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలను భంగం కలిగించే ఏ వ్యక్తికైనా అవకాశం ఇవ్వొద్దన్నారు.ఎన్నికల కోడ్ దృశ్య ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం నిషేధం అని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనియా జరుగకుండా ప్రశాంతమైన వాతావరణం లో జరిగేందుకు ఎన్నికల బందోబస్తులో ( 05) డిఎస్పీలు, (16)ఇన్స్పెక్టర్లు, (60) ఎస్.ఐలు మొత్తం 1000 మంది పోలీస్ సిబ్బంది మొదటి విడుత ఎన్నికలలో విధులు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. మొత్తం జిల్లాలోని పౌరులు ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగగా భావించి ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనీ, పోలీసుల సూచనలను పాటించి సహకరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ప్రజలను కోరారు.

## పోలీస్‌స్టేషన్ల పరిసర ప్రాంతాలను.. శుభ్రంగా ఉంచుకోవాలి





### • ఎస్పీ సునీతా రెడ్డి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 9(నినాదం):** పోలీస్ స్టేషన్ల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఎస్పీ సునీతా రెడ్డి కొత్తకోట పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ ప్రాంగణం, రిసెప్షన్, లాకప్, రికార్డు గదులను, కేసుల్లో సీజ్ అయి పోలీసుస్టేషన్ లో ఉన్న వాహనాలను, పోలీస్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్ అనేది ప్రజలకున్న మొదటి నమ్మకమని, ఇక్కడికి అడుగు పెట్టిన పౌరుడు ముందుగా స్టేషన్ రూపం చూస్తాడు, తర్వాత పోలీసు సేవను చూస్తాడని చెప్పారు. పరిశుభ్రతలో రాజీ ఉండకూడదని, పనిఒత్తిడి ఎంత ఉన్నా స్టేషన్‌ను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి విధి అని, అలాగే నేర నిరోధం కేవలం నేరస్థుడిని పట్టుకోవడంలోనే కాక, కేసులకు సంబంధించిన అన్ని సాక్ష్యాలను సమగ్రంగా కాపాడడంలో ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి అధికారి తన విధులు ప్రజల న్యాయపోరాటానికి బాటలు వేయడంలో కీలకమని ఎస్పీ సూచించారు.స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత లేమిని సూచిస్తూ ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. అదేవిదంగా స్టేషన్ ఆవరణలో కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు క్రమబద్ధంగా, శుభ్రంగా లేకుండా ఉన్న విషయాన్ని ఎస్పీ గుర్తించి కేసులో సీజ్ అయిన వాహనం అనేది కేవలం పరికరం కాదు అది న్యాయానికి మౌన సాక్ష్యం. అలాంటి సాక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయరాదాని, వెంటనే వాహనాలన్నింటినీ శుభ్రపరచి కేసు వారీగా క్రమబద్ధీకరించి రికార్డుల్లో సరిగా నమోదు చేయాలని ఎస్పీ అన్నారు.ఈ తనిఖీలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, కొత్తకోట ఎస్సై ఆనంద్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## మద్యం, మాంసానికి మస్తు గిరాకీ

- గ్రామాల్లో ప్రచార జోరు
- అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు
- ఒకరికి మించి ఒకరు ఖర్చు చేస్తున్న అభ్యర్థులు

**కోదాడ/నినాదం:** జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రచారం గడువు దగ్గర పడటంతో గ్రామాలతోపాటు, పట్టణాల్లో నివసించే ఓటర్లను కలుస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు ప్రచారంతో సందడిగా కనిపిస్తుంది. ప్రచారంలో తమ వెంట పాల్గొనే వారితో పాటు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అభ్యర్థులు ఖర్చుకు వెనకాడటం లేదు. ఉదయం టిఫిన్ మొదలుకుని, మధ్యాహ్నం, రాత్రి మాంసంతో భోజనం, మూడు పూటల మందు వరకు అన్ని అభ్యర్థులే సమకూరుస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల జోరు కనిపిస్తున్నది. సర్పంచ్ అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికీ ఉదయం నుంచి సాయంత్రం వరకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మద్యం షాప్ యజమానులకు, చికెన్ అమ్ముతున్న దుకాణదారులకు మస్తు గిరాకీ ఉంది. కొన్ని గ్రామాల్లో అయితే



నిబంధనలకు విరుద్ధంగా చీరలతో పాటు వంట సామగ్రి పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హోటళ్లతో పాటు వెంట తిరిగే క్యాడరు ఒకరికి మించి ఒకరు ఖర్చు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వేములపల్లి మండల నాయకులు

**మిర్యాలగూడ డిసెంబర్ 9 (నినాదం ) :** బిఆర్ఎస్ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వేములపల్లి మండల నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు ఆకర్షతులై రావులపెంట గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల మేకల నర్సయ్య ఆధ్వర్యంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు పిండి సతీష్ రెడ్డి మండల కమిటీ %ాజ% సెల్ జనరల్ సెక్రటరీ వల్లపుదాసు మల్సూర్ , యాదవ సంఘం గంధ్ర రాము మరియు గుంట రాము నాయకులు గుర్రం రాజశేఖర్ రెడ్డి, చిట్యాల పవన్, శీలం ఆదిత్య, శీలం సైదులు, చీమల నరేష్, తమ్మిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి



అందిస్తున్న సేవలను నచ్చి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి సరైన నాయకుడు అని భావించి వారి నాయకత్వం లో నడిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు..

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎవరు....!

- విత్ డ్రా కానీ ఇద్దరు అభ్యర్థులు
- పార్టీ అభిమానుల్లో గందరగోళం

**మహదేవపూర్ డిసెంబర్ 9, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ విడత ఎన్నికల్లో మహదేవపూర్ లో కాంగ్రెస్ పార్టీలో అయోమయం నెలకొంది. మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ పోటీకి మాజీ జెడ్పిటిసిలు హసీనాబాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాసులు నామినేషన్ వేశారు. కాగా మంగళవారం విత్ డ్రా సమయానికి





ఇరువురు అభ్యర్థులు విత్ డ్రా కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభిమానుల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎవరో తెలియక అభిమానుల్లో కలవరపాటు మొదలు అయింది. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గం లో మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఇరువురు పోటీలో ఉండటం గమనార్హం. ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి రంగంలోకి దిగిన ఇరువురు అభ్యర్థులు విత్డ్రా కాకపోవడం తో అభిమానుల్లో నిరాశ నిస్పృహలు చోటు చేసుకుంటున్నాయి. ఒకే పార్టీ నుండి ఇరువురు అభ్యర్థులు పోటీ పడటం వల్ల అభిమానులు ఎవరికి మద్దతు తెలిపాలో తెలియక డైలమాలో పడ్డారు. ఇప్పటికైనా అధిష్టానం ఎవరికీ మద్దతు తెలిపాలో కార్యకర్తలతో పాటు అభిమానులకు తెలియజేస్తే కాస్త ఊరట చెందుతారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

## అందరికీ సత్వర న్యాయం అందేలా చూస్తా

### జిల్లా ఐదవ అదనపు ఎడిజె చంద్రశేఖర్ రావు



**మిర్యాలగూడ డిసెంబర్ 9(నినాదం) :** అందరికీ సత్వర న్యాయం అందేలా చూస్తానని మిర్యాలగూడ కోర్టులో జిల్లా ఐదవ అధనపు నూతన న్యాయమూర్తిగా కెవి.చంద్రశేఖర్ రావు అన్నారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు అదనపు జిల్లా జడ్జిగా ఉన్న వారు హైదరాబాద్ కు బదిలీ కాగా ఖమ్మం లో పని చేస్తు బదిలీపై వచ్చిన మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జిగా బదిలీపై వచ్చిన కేవీ చంద్రశేఖర్ రావును ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఎమ్. లావణ్య, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాదరంగా మంగళవారం స్వాగతం పలికారు. బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనగా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో మంగళవారం పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఐదవ అదనపు జడ్జి కెవి.చంద్రశేఖర రావు మాట్లాడుతూ పాత కేసులలో న్యాయవాదులు, సిబ్బంది సహకరించాలని కోరుతున్నానని, బార్ అండ్ బెంచ్ సహకారంతో కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, న్యాయవాదులు కొంక వెంకన్న, సిహెచ్ రఘురామారావు, సకినాల వేలాద్రి, గోదాల వెంకటరెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, గూడూరు శ్రీనివాస్, పెంటారెడ్డి, పి.రమణారెడ్డి,మోదాల మల్లేష్, మంద సైదులు, ఎల్లయ్య, రాయారపు భాస్కర్, కుమార్ రెడ్డి, కందిబండ శ్రీనివాస్, ఇబ్రహీం, ఏచూరి శ్రీనివాస్, కరణం లింగయ్య పాల్గొన్నారు.


## మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా సుమితా రఘుమారెడ్డి ఏకగ్రీవం



**చింతపల్లి, డిసెంబర్ 9 (నినాదం) :** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఆ గ్రామ పరిధిలోని గట్రాయనిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల రఘుమారెడ్డి సతీమణి నల్ల సుమిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమెతోపాటు గ్రామంలో ఉన్న ఎనిమిది వార్డులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఆ గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరుపుల తండా , బాలాజీ తండాలలో కూడా ఏకగ్రీవంగా సర్పంచ్లు ఎన్నికయ్యారు. బాలాజీ తండా సర్పంచిగా రామావత్ సరితా మహేష్, జర్పుల తండా సర్పంచిగా జరుపల రామ్ లాల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా మండలంలోని తక్కళ్లపల్లి గ్రామ సర్పంచిగా మేడపు అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తక్కలపల్లి గ్రామపంచాయతీ ఎస్టీ రిజర్వుడు కావడంతో గ్రామంలో ఉన్న ఒకే ఒక ఎస్టి కుటుంబం నుంచి పోటీచేసిన అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏది ఏమైనా మల్లారెడ్డిపల్లి మండల ప్రాదేశిక నియోజకవర్గం పరిధిలో మూడు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాంతోపాటు ఏకగ్రీవ ఎన్నికల నిర్వహణలో ఎంతో కృషిచేసిన జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్ ను ఎమ్మెల్యే బాలు నాయక్ అభినందించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నల్ల సుమిత రఘుమారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడమే తన లక్ష్యమన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి 11మంది బహిష్కరణ

**చింతపల్లి, డిసెంబర్ 9 (నినాదం):** మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన సుమారు 11 మందిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడం, పార్టీ నియమ నిబంధనలను పాటించకపోవడం, పార్టీ ఆదేశాలను అతిక్రమించడం తదితర కారణాలతో 11 మందిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఆయన తెలిపారు. పార్టీ నుంచి బహిష్కరించిన



వారిలో ఉజ్జిని హేమలత నరేంద్రరావు, మాజీ ఎంపీటీసీ కంబాలపల్లి శ్వేత యాదగిరి , నాగమల్ల కవిత యాదగిరి,గుణమోని సైదులు , కంబాలపల్లి సైదులు , కురుమేటి మంజుల లక్ష్మణ్ , తూళ్ల రమేష్ ఐలమ్మ ,జక్కుల శేఖర్, కంబాలపల్లి నరేష్ , ఉజ్జిని సంతోష్ రావు, కోట్ల రాజేందర్రావు లు ఉన్నారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వీరిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఆయన తెలిపారు.

